APPSC Group I Toppers





బంగారం ఎక్కడైనా బంగారమే...!

సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 4 ఫిబ్రవరి 2026

పేజీలు 8





# కేంద్ర బడ్జెట్ 2026-27

Inter Model Papers ★ Economics ★ Commerce



జాగ్రఫీ

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి



కరెంట్ అఫైర్స్

# AP గ్రూప్ -I, II ఫలితాలు

# బంగారం ఎక్కడైనా బంగారమే....!

**ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూసిన ఒక గట్టి ప్రయత్నం విజయవంతం అయినపుడు గట్టిగా కన్నీళ్ళు వస్తాయి. చాలామంది అనుకుంటారు అవి ఆనంద భాష్పాలని, ఇందులో ఒకింత నిజం ఉండొచ్చు. కానీ అవి ఆనందభాష్పాలు కాదు, మన విజయానికి మనకు సహకరించిన, జన్మనిచ్చిన తల్లిదండ్రులు, ఆప్తులు గుర్తొచ్చి వచ్చే నిజమయిన కన్నీళ్ళు. అంటే ఒక విజయానికి ఇంత ఎమోషన్ ఉంటుంది. ఎమోషనల్ జర్నీ ఉంటుంది.**

ఇపుడు రెండో వాస్తవంలోకి వద్దాం. కష్టపడి చదివి పరీక్షలు రాసి, అరమార్కులోనో, ఒక మార్కులోనో లక్ష్యం మిస్ అయిందనుకోండి. అప్పుడు కూడా కన్నీళ్ళు వస్తాయి. అదెలాగంటే, 'ఎవరూ చూడని చోట పడిన కన్నీళ్ళు మనలను లోపలి నుండి మార్చివేస్తాయి. ఆ మరుక్షణం నుండి మనలో వచ్చే మార్పు మనలను మొత్తంగా మార్చి లక్ష్యాలను సాధించేటట్లు చేస్తుంది.

**విజేతలనుంచీ స్ఫూర్తి పొందాలి....**

ప్రస్తుతం సోషల్ మీడియాలో గ్రూప్-1, గ్రూప్-2 విజేతల మనోగతాలు హల్‌చల్ చేస్తున్నాయి. సంతోషం. వాళ్ళు చెపుతారు 'ఎన్ని గంటలు కష్టపడి చదవాలి, ఇన్ని గంటలు చదివాము' అని. అయితే వారిలో ఒక్కొక్కరిదీ ఒక్కో నేపథ్యం. ఒక్కరి పరిస్థితులు వేర్వేరు, ఒక్కొక్కరు పోటీ పరీక్షలను అర్థం చేసుకున్నది వేరు. తీరు వేరు. వేలిముద్రలన్నీ ఒకేలా ఉండవు అన్నట్లు ఎవరికి వారే యూనిక్. విజేతలందరినీ అభినందిద్దాం. అయితే ఇక్కడ వారి ప్రిపరేషన్ ప్రణాళికను మెటీరియల్‌ని మనం ఫాలో కాలేము. కానీ వాళ్ళ ద్వారా స్ఫూర్తి పొందగలం. పోటీ పరీక్షల్లో ఎలా ఉంటుందంటే ఎవరి వ్యూహాలు వారే తయారుచేసుకోవాలి. ఈ వ్యూహాలు ఒక్కోసారి వర్కవుట్ అవుతాయి. ఒక్కసారి కావు. కానపుడు మళ్ళీ ప్రిపరేషన్ వ్యూహాలను మార్చుకోవాలి. మనం నేలపై ఒక మొక్కను నాటుతాం. దఫాదఫాల దానికి నీళ్ళు పోసి, కంచె కట్టి రక్షణ కల్పిస్తాం. ఒక దశ వరకు మొక్క ఎదిగిన తరువాత, దానిని మనం సంరక్షించుకోవాల్సిన అవసరం లేదు. ఆకాశం వైపు చూసుకుంటూ అది ఎదిగిపోతుంది. మన ప్రిపరేషన్ కూడా అంతే.

**ముందు వ్యవస్థని నమ్మాలి...**

పోటీ పరీక్షలను మనం రాస్తున్నపుడు ముందు వ్యవస్థని నమ్మాలి. ఆశావాద దృక్పథం కలిగి ఉండాలి. నిజంగా చెప్పాలంటే పోటీపరీక్షల ప్రిపరేషన్‌లో భాగంగా ఉన్న సబ్జక్టులను మధించేటపుడు మనలో ఎక్కడా లేని ఓర్పు వస్తుంది. ఆ ఓర్పే మనలను నెంబర్‌వన్ చేస్తుంది.

**బంగారం ఎక్కడయినా బంగారమే...!**

ఇక్కడ మనం ఒక విజేత పేరు తప్పనిసరిగా ప్రస్తావించుకోవాల్సి ఉంది. ఆమె పేరు లక్ష్మీ దీపిక కొమ్మిరెడ్డి. ఈమె ఇటీవల వెలువడిన తెలంగాణా గ్రూప్-1 ఫలితాల్లో టాపర్‌గా నిలిచారు. ట్రయినింగ్‌లో ఉన్నారు. కాగా మళ్ళీ ఆవిడే ఆంధ్రప్రదేశ్ గ్రూప్-1 ఫలితాల్లో కూడా మొదటి ర్యాంక్ సాధించి టాపర్‌గా ఉన్నారు. అంటే ఒకే ప్రయత్నానికి రెండు డిప్యూటీ కలెక్టర్ పోస్టులు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ, అది కూడా టాపర్‌గా ఉండి సాధించారు రెండు చోట్ల. లక్ష్మీ దీపిక రైటింగ్ స్కిల్స్, ప్రజెంటేషన్‌కి రెండు రాష్ట్రల ఎవల్యూటర్‌లు ముగ్ధులయ్యారు. దీనిని బట్టి ఆమె రైటింగ్ స్టామినాను మనం అర్థం చేసుకోవచ్చు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ గ్రూప్‌వన్ సాధించటానికి ఆమె వ్యూహాలు, వర్కవుట్స్ అయ్యాయి. మనసారా అభినందిద్దాము. ఏదో అంటారు చూడండి, బంగారం ఎక్కడయినా బంగారమే అని.




**అపజయానికి కుంగిపోవద్దు....**

సరే ఇప్పటి వరకు విజేతల గురించి కొంత చెప్పుకున్నాం కదా! ఇపుడు కర్తవ్యం గురించి మాట్లాడుకుందాము. ఒక అపజయమో, రెండు సార్లు అపజయమో వస్తే కుంగిపోవద్దు. నేను దేనికినీ పనికిరాను అనుకోవద్దు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ప్రముఖ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ఇలా అన్నారు.. " రాత్రి ఏడుగంటలకు చీకటిగా ఉంటుంది, పది గంటలకూ చీకటి ఉంటుంది, రాత్రి రెండు గంటలకు కూడా చీకటిగానే ఉంటుంది, తెల్లవారుజాము నాలుగున్నరకి కూడా చీకటిగానే ఉంటుంది. కానీ ఐదున్నరకి భళ్ళున తెలవారుతుంది. అంటే తెల్లవారక తప్పదు, మన జీవితాలు కూడా మారక తప్పవు. ఆ సమయం వచ్చేవరకు వేచిచూడాలి". మా నాన్న బతికి ఉన్నపుడు నాతో ఇలా అనేవారు."నాన్నా, నీకు జీవితంలో అత్యంత కష్ట సమయాలు వచ్చినపుడు నేను బతికి ఉన్నపుడు నీకు చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకో". కనుక నెర్వస్‌కి లోనవకండి.. విజయం రానంత మాత్రాన మనలను తక్కువ చేసుకోవద్దు, సమాజం గురించి మర్చిపోండి. దానికి నిలకడ ఉండదు.

**నిశితంగా పరిశీలించాలి.....**

ఇక, పోటీ పరీక్షలు రాయాలి,డిప్యూటీ కలెక్టర్ జాబ్ సాధించాలి అంటూ ఈ ఫీల్డులోకి రావాలనుకున్నవారు, ఈ పోటీపరీక్షల రంగాన్ని తొలుత నిశితంగా పరిశీలించాలి. వాళ్ళెవరో చెప్పారని, లేదా మా ఇంటిముందు వాళ్ళు కోచింగ్‌కి వెళ్ళారనో లేదా జాబ్ కొట్టారని స్ఫూర్తి పొందవచ్చు. కాని అది ఆదర్శం కాదు. పోటీ పరీక్షల ప్రిపరేషన్ అనేది ఒక యుద్ధరంగం. దూకేముందే ముందు ప్లాన్ చేసుకోవాలి. ఆలోచించాలి. వన్స్ ఒకసారి దూకేశామంటే గెలిచి తీరాల్సిందే. ఇక్కడ కన్నీళ్ళుంటాయి, త్యాగాలుంటాయి, సంతోషాలు ఉంటాయి. వీటన్నింటిని సమానంగా తీసుకోగలిగినపుడే నేటి విజేతల్లా విజయాన్ని పొందగలము. భయపడవలసిన అవసరం లేదు. భేషుగ్గా ప్రిపరేషన్ చేయవచ్చు. అయితే ముఖ్యంగా ఫ్రెషర్స్ ఒక టైమ్ లిమిట్ పెట్టుకోండి. ఒక సంవత్సరమో లేక రెండు సంవత్సరాలో లేదా ఒక ఎటెమ్ప్టో లేదా రెండు, లేదా మూడు ఎటెమ్ప్ట్‌లు. ఈ ప్రయత్నాల్లో ఒకవేళ మిస్ అయితే వెంటనే ప్లాన్ బికి వెళ్ళిపోవచ్చు. ఎటూ రెండు తెలుగు రాష్ట్రాల్లో జాబ్ కేలండర్‌లు ఇస్తామని అంటున్నారు కాబట్టి.

**బలాలు-బలహీనతలను బేరీజు వేసుకోండి...**

ముందు మీరు ఒకచోట కుదురుగా కూర్చోండి. మీ బలాలు-బలహీనతలను బేరీజు వేసు కోండి. బలాలను పెంచుకోండి. బలహీనతలను మెల్లి మెల్లిగా వదిలేయండి. మన శత్రువులు కంటికి కనిపిం చని పరిస్థితులే. ఇవే మన మనస్సుపై, శరీరంపై ప్రభావం చూపిస్తూ పట్టి పీడిస్తుంటాయి. మనకు హాని కలిగించేది ఏదయినా, దేనినయినా నాశనం చేయవలసిందే. మనం సరింగా లక్ష్య సాధనకు ఉండేది కాలం కేవలం ఒక పదేళ్ళు. ఈ పదేళ్ళ మధ్యన మనం సెటిల్ అయిపోవాలి. ప్రపంచం పెద్దది. మనం ఎలాగయినా స్థిరపడవచ్చు. కానీ పదిమందికి సేవ చేసే పనిలో సెటిల్ అయితే అదీ ఒక గవర్నమెంట్ జాబ్ ద్వారా అయితే మరీ మంచిది. వయసుంది. గంటల తరబడి కూర్చొని చదివే స్మార్ట్ వర్క్ మనవద్ద ఉంది. ఇంకెందుకు ఆలస్యం? విజేతలను స్ఫూర్తిగా తీసుకొని, మీ యునిక్‌నెస్‌ని ప్రజెంట్ చేస్తూ కార్యోన్ముఖులు అవ్వండి. దీనికి స్వర్గంలో ఉన్న మన పెద్దలు, బతికి ఉన్న తల్లిదండ్రులు, మన ఆప్తులు, హితులు, సన్నిహితులు ఆశీర్వదిస్తున్నారు.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## తెలంగాణ, ఏ.పి. గ్రూప్-1 లలో మొదటి ర్యాంకు



తెలంగాణ గ్రూప్-1లో మొదటి ర్యాంకు సాధించిన కొమ్మిరెడ్డి లక్ష్మీదీపిక ఏ.పి. గ్రూప్-1 ఫలితాల్లోనూ టాపర్‌గా నిలిచారు. స్థానికేతర కోటాలో ఏ.పి.లో గ్రూప్-1 రాశారు. లక్ష్మీదీపిక పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే అయినా, ఆమె తల్లిదండ్రులది ఏ.పి. తండ్రి కృష్ణది అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కాగా, తల్లి పద్మావతి పశ్చిమ గోదావరి జిల్లా వాసి. ఇప్పటికే తెలంగాణ గ్రూప్-1లో డిప్యూటీ కలెక్టర్ పోస్టు సాధించిన లక్ష్మీ దీపిక అక్కడ శిక్షణలో ఉన్నారు. ఇప్పుడు ఏ.పి.లోనూ డిప్యూటీ కలెక్టర్ పోస్టు వచ్చింది.

**వైద్య విద్య నుండి పోటీ పరీక్షలకు...**

లక్ష్మీదీపిక మెడిసిన్ తర్వాత సివిల్స్ రంగంలోకి ప్రవేశించారు. పదో తరగతి వరకు హైదరాబాద్‌లో సఫిల్‌గూడలోని డీఏవీ పాఠశా లలో, ఇంటర్మీడియెట్ నారాయణగూడలోని శ్రీచైతన్యలో చదివారు. 2013లో మెడిసిన్‌లో 119 ర్యాంకు సాధించి ఉస్మానియా వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చేసారు. ఆ తర్వాత నుండి సివిల్స్ లక్ష్యంగా సిద్ధమవుతున్నారు. 2023లో ఏ.పీ. గ్రూప్-1 ఫలితాల్లో ఎంపీడీఓ పోస్టు వచ్చినా చేరకుండా యూపీఎస్సీపై దృష్టి పెట్టారు. రెండుసార్లు ఇంటర్వ్యూ వరకూ వెళ్ళారు. మరో రెండు అవకాశాలు ఉన్నందున ఆ దిశగా ప్రయత్నిస్తున్నారు. యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ సిలబస్‌ల్లో 80% కామన్‌గా ఉండడంతో ప్రత్యేక సన్నద్ధత లేకుండానే ఏ.పి., తెలంగాణాల్లో గ్రూప్-1 టాపర్‌గా నిలిచి చరిత్ర సృష్టించారు.

**రోజుకు 6 గంటల సన్నద్ధత**

గ్రూప్-1 పరీక్షలలో ర్యాంకుకు సివిల్స్ సన్నద్ధత ఉపయోగపడిందని ఆమె తెలిపారు. గ్రూప్-1 పరీక్షలకు శిక్షణ తీసుకోకుండానే సన్నద్ధమయ్యారు. గ్రూప్స్‌లో ఐచ్చిక సబ్జెక్టు ఉండకపోవటంతో జనరల్ స్టడీస్‌పై దృష్టి పెట్టా. పరీక్షల సమయంలో రోజుకు 6 గంటల చొప్పున సన్నద్ధతకు కేటాయించానని లక్ష్మీదీపిక తెలిపారు.

## మరో బంగారం :

## కె. రాజా రమేష్‌బాబు

**(అసిస్టెంట్ కమిషనర్)**



రమేష్‌బాబు గారితో నాకు 2018 నుండి పరిచయం. 2018 గ్రూప్-1కి సంబంధించి రమేష్‌బాబు అప్పట్లో ఇంటర్వ్యూ కూడా చేసి వచ్చారు. కానీ 2018 గ్రూప్-1 మిస్సయింది. అందులో సెలక్టయి ఉద్యోగం చేస్తున్న వారికి సంబంధించిన న్యాయవివాదం ఇంకా న్యాయ స్థానంలో ఉంది. "నేను ఇంటర్వ్యూ బాగా చేసాను సార్, కానీ మిస్సయింది అని రమేష్‌బాబు నాతో అనేవారు. ఇలా అంటూనే రమేష్‌బాబు 2023 గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను మళ్ళీ మరోసారి క్లియర్ చేసి, మెయిన్స్ రాసి ప్రస్తుత ఫలితాల్లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ కొలువును సాధించారు. తన కోరిక నెరవేర్చుకున్నారు.

రమేష్‌బాబుగారికిది పదేళ్ళ కృషి. ఒకపక్క బెంగుళూరులో ప్రతిష్టాత్మక టిసిఎస్‌లో పనిచేస్తూ మధ్యలో బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్ జాబ్ వచ్చినా వదిలేసి, గ్రూప్-1కి కూర్చున్నారు. 2018లోనే వారికి గ్రూప్-1 వచ్చి ఉండేది. కానీ ఆ నోటిఫికేషన్ వివాదాలు మనకు తెలిసినదే. రమేష్‌బాబుగారికి విజయం ఆలస్యమయింది కాని విజయం రాకుండా పోలేదు. పట్టువదలని విక్రమార్కుడాయన. తను, నేను నెలకి ఒకసారన్నా మాట్లాడుకునేవాళ్ళం. నేను నాకున్న సమయాన్ని బట్టి గైడెన్స్, మోటివేషన్ చేసేవాడిని.

తను గ్రూప్-1 సాధించగానే నాకు కాల్ చేసి తన కృతజ్ఞతను తెలిపారు. ఎలా ఉన్నారు సార్, కాలేజ్ నుండి ఇంటికి వచ్చారా? అని ఆప్యాయంగా అడుగుతుంటే నా కళ్ళల్లో నీళ్లొచ్చాయి. అంతటి మంచి మనిషి రమేష్‌బాబుగారు. తాను నాతో ఇలా అన్నారు "నాలో కాన్ఫిడెన్స్ లెవల్స్ తగ్గితే మీకు కాల్ చేసేవాడిని సార్' అని ఆరోజులను గుర్తు చేసుకున్నారు. నాకు చాలా సంతోషం వేసింది. మనసులోనే తనను ఆశీర్వదించాను. రమేష్‌బాబుగారి తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని చూస్తే 'తనయుడు పుట్టినపుడు కాదు, ఆ తనయుడు ప్రయోజకుడైనపుడే ఆ తల్లిదండ్రులకు నిజమయిన సంతోషం' అన్న పద్యం నాకు గుర్తొచ్చింది.




# కేంద్ర బడ్జెట్ 2026-27

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరం 2026-27కు సంబంధించి రూ.53,47,315 కోట్లతో వార్షిక బడ్జెట్ పార్లమెంటులో ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టారు. దేశ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ లక్ష్యానికి అనుగుణంగా ఈ బడ్జెట్ రూపొం దించినట్లు ప్రకటించారు. కీలక రంగాలకు భారీ కేటాయిం పులు, విదేశీ పెట్టుబడులకు అవకాశాలు, ఫ్యూచర్స్ ట్రేడింగ్పై పన్నుల పెంపు వంటి కీలక నిర్ణయాలు ఉన్నాయి. బడ్జెట్ 2026లో ముఖ్యమైన అంశాలు తెలుసుకుందాం.**

**రక్షణ రంగం**

పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ల నుంచి ఎదురవుతున్న సవాళ్లతోపాటు, 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో దేశ రక్షణను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన కేంద్ర బడ్జెట్లో ఈసారి రక్షణ శాఖకు భారీగా రూ.7,84,678 కోట్లు కేటాయించింది. ఇది మన జీడీపీలో 2 శాతానికి సమానం. రక్షణ శాఖకు నిరుడు కేటాయించిన 6.81 లక్షల కోట్లతో పోలిస్తే ఈసారి కేటాయించిన మొత్తం 15శాతం ఎక్కువ. 2026-27లో కేంద్ర ప్రభుత్వం చేసే ఖర్చులో 14.67% రక్షణ వ్యయమే.

**ఆరోగ్య రంగం**

దేశంలో ఆరోగ్య సంరక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు బడ్జెట్లో తొలిసారి రూ.లక్ష కోట్లకుపైగా నిధులను కేంద్రం కేటాయించింది. ఈ రంగానికి రూ.1,04,599 కోట్లను ప్రతిపాదించింది. ఇది 2025-26 బడ్జెట్ కేటాయింపుల కంటే 10 శాతం ఎక్కువ.. ఆస్పత్రుల ఆధునికీకరణ, వైద్య సిబ్బందికి శిక్షణ, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఈ నిధులు వినియోగించనున్నారు. ప్రైవేటు రంగ భాగస్వామ్యంతో ఐదు ప్రాంతీయ వైద్య పర్యాటక కేంద్రాల (రీజినల్ మెడికల్ టూరిజం హబ్)ను ఏర్పాటు చేసి రాష్ట్రాలకు చేయూత నందిస్తారు. 'కొత్తగా మూడు ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సంస్థలను ఏర్పాటు చేస్తారు. మానసిక ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు బెంగళూరులోని నేషనల్ హెల్త్ అండ్ న్యూరో సైన్స్ (నిమ్హాన్స్) తరహాలో ఉత్తర భారతదేశంలోనూ నిమ్హాన్స్ 2.0 ఏర్పాటు చేస్తారు. 'దివ్యాంగ్ సహారా యోజన' కింద అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు అధిక నాణ్యత కలిగిన సహాయక పరికరాలు అందిస్తారు.

**విద్యా రంగం**

ఈ ఏడాది విద్యా రంగానికి రూ.1,39,289 కోట్లు కేటాయించారు. గత సంవత్సరంతో పోల్చితే 8.27 శాతం పెంచారు. విద్యార్థులు నేర్చుకునే నైపుణ్యాలు నేరుగా ఉద్యోగాలు లేదా సొంత వ్యాపార అవకాశాలకు ఉపయోగపడేలా వ్యవస్థను రూపొందించడమే లక్ష్యంగా హై పవర్డ్ స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేస్తారు. వికసిత్ భారత్-2047 లక్ష్యానికి మనదేశ సేవా రంగాన్ని దృష్టిలో ఉంచుకుని హై పవర్డ్ స్టాండింగ్ కమిటీ సూచనలు చేస్తుంది. 2047 నాటికి ప్రపంచ సేవల మార్కెట్లో 10 శాతం వాటా సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. కొత్త సంస్థల కంటే విద్య, పరిశ్రమ, కార్మిక రంగాల మధ్య సమన్వయానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు.

**బడ్జెట్లో వివిధ రంగాలకు కేటాయింపులు**

- రక్షణ రంగం -రూ. 7,84,678 కోట్లు
- రైల్వేలు -రూ.2,81,377 కోట్లు
- గ్రామీణాభివృద్ధి -రూ. 1,97,023 కోట్లు
- హోంశాఖ -రూ.2,55,234 కోట్లు
- వ్యవసాయం -రూ.1,40,529 కోట్లు
- విద్యా రంగం -రూ.1,39,289 కోట్లు
- ఇంధన రంగం -రూ.1,09,029 కోట్లు
- ఆరోగ్య రంగం -రూ.1,06,530 కోట్లు

ప్రధాన పరిశ్రమ, లాజిస్టిక్స్ కారిడార్ల సమీపంలో 5 యూనివర్సిటీ టౌన్షిప్లు ఏర్పాటు చేయటానికి రాష్ట్రాలకు బడ్జెట్ సపోర్ట్ ప్రతిపాదించారు. ఉన్నత విద్యలో శాస్త్ర, సాంకేతిక, ఇంజినీరింగ్, గణిత (ఎస్టీఈఎమ్) రంగాల్లో చదువుతున్న విద్యార్థినులు ఎదుర్కొనే పరిమితులను గుర్తిస్తూ ప్రతి జిల్లాలో ఒక బాలికల హాస్టల్ ఏర్పాటు చేస్తారు. దీర్ఘకాలిక అధ్యయన సమయాలు, ప్రయోగశాల పనులు విద్యార్థినులకు ఆచరణాత్మక అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆర్థిక మంత్రి చెప్పారు. స్కాలర్షిప్లకంటే మౌలిక వసతుల ద్వారా మరిన్ని ప్రయోజనాలు సాధించడమే ఈ ప్రతిపాదన ఉద్దేశం.

ఖగోళ భౌతిక శాస్త్రం, ఖగోళ శాస్త్రంలో లోతైన అభ్యాసాన్ని ప్రోత్సహించటానికి 4 టెలిస్కోప్ మౌలిక సదుపాయాల ఏర్పాటు ప్రతిపాదించారు. వీటిలో నేషనల్ లార్జ్ సోలార్ టెలిస్కోప్, నేషనల్ లార్జ్ ఆప్టికల్ ఇన్ఫ్రారెడ్ టెలిస్కోప్, హిమాలయన్ చంద్ర టెలిస్కోప్, కోస్మోస్ 2 ప్లానెటేరియం ఉన్నాయి.

నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీని అప్గ్రేడ్ చేసి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ ఏర్పాటు చేస్తారు.

విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్యను గుర్తించి, లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ కింద విద్య, వైద్య అవసరాల నిమిత్తం పంపే డబ్బుపై వసూలు చేసే టాక్స్ కలెక్టెడ్ అట్ సోర్స్ రేటును 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు.

**రైల్వేలకు రూ.2,81,377 కోట్లు**

బడ్జెట్లో రైల్వేలకు పెట్టుబడి వ్యయం కింద రూ.2,77,830 కోట్లు, మొత్తం రూ.2,81,377 కోట్లు కేటాయించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ.2,52,000 కోట్లకన్నా ఈసారి 10.25 శాతం నిధుల్ని అదనంగా ఇచ్చారు.

**మెడికల్ టూరిజం**

భారతదేశాన్ని మెడికల్ టూరిజం (వైద్య పర్యాటకం) హబ్గా మార్చేందుకు కొత్త స్కీమ్ ప్రకటించారు. 5 ప్రాంతీయ మెడికల్ హబ్లు ప్రైవేట్ సెక్టార్తో కలిసి ఏర్పాటు చేయనున్నారు. ఈ హబ్లలో హాస్పిటల్స్, విద్యా సంస్థలు, పరిశోధన కేంద్రాలు, డయాగ్నస్టిక్స్, పోస్ట్ కేర్, రిహాబిలిటేషన్ వంటివి ఉంటాయి. మెడికల్ వాల్యూ టూరిజం సులభతరం చేసే కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తారు. డాక్టర్లు, ఇతర హెల్త్ ప్రొఫెషనల్స్కు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు వస్తాయి.

**విదేశాల్లోని ఆదాయం, ఆస్తుల వివరాల వెల్లడి స్కీమ్**

ఈ స్కీమ్ ప్రకారం విదేశాల్లోని ఆదాయం, ఆస్తుల వివరాలను వెల్లడించనివారు ఆ ఆదాయం/ఆస్తి విలువలో 30శాతం ఆదాయ పన్ను, మరో 30శాతాన్ని జరిమానా కింద చెల్లించాల్సి ఉంటుంది. గరిష్ఠంగా రూ.కోటి వరకు ఆదాయం/ ఆస్తిని ఈ విధానంలో వెల్లడించవచ్చు. కేవలం రూ.లక్ష జరిమానాగా చెల్లిస్తే చాలు. గరిష్ఠంగా రూ.5 కోట్ల విలువైన ఆస్తిని వెల్లడించవచ్చు.

**క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లకు టాక్స్ హాలిడే**

డేటా సెంటర్లు, క్లౌడ్ సర్వీసెస్లో పెట్టుబడులు పెరిగేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశంలో డేటా సెంటర్ సర్వీసెస్ ఉపయోగించి ప్రపంచ వ్యాప్తంగా క్లౌడ్ సర్వీసెస్ అందించే విదేశీ కంపెనీలకు 2047 వరకు టాక్స్ హాలిడే (టాక్స్ రాయితీ) ప్రకటించారు.

**క్యాపెక్స్ (పెట్టుబడులు) పెంపు**

**బడ్జెట్ సమగ్ర స్వరూపం** (రూ.కోట్లలో)

| | 2024-2025 వాస్తవ గణాంకాలు | 2025-2026 బడ్జెట్ అంచనాలు | 2025-2026 సవరించిన అంచనాలు | 2026-2027 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| 1. రెవెన్యూ వసూళ్లు | 30,36,619 | 34,20,409 | 33,42,323 | 35,33,150 |
| 2. పన్ను ఆదాయం | 25,00,039 | 28,37,409 | 26,74,661 | 28,66,922 |
| 3. పన్నేతర ఆదాయం | 5,36,580 | 5,83,000 | 6,67,662 | 6,66,228 |
| 4. మూలధన వసూళ్లు | 16,16,249 | 16,44,936 | 16,22,519 | 18,14,165 |
| 5. రుణాల తిరిగి వసూళ్లు | 24,617 | 29,000 | 30,190 | 38,397 |
| 6. ఇతర మూలధన వసూళ్లు | 17,202 | 47,000 | 33,837 | 80,000 |
| 7. అప్పులు, ఇతర వసూళ్లు | 15,74,431 | 15,68,936 | 15,58,492 | 16,95,768 |
| 8. మొత్తం వసూళ్లు | 46,52,867 | 50,65,345 | 49,64,842 | 53,47,315 |
| 9. మొత్తం వ్యయం | 46,52,867 | 50,65,345 | 49,64,842 | 53,47,315 |
| 10. రెవెన్యూ ఖాతా | 36,00,914 | 39,44,255 | 38,69,087 | 41,25,494 |
| 11. వడ్డీ చెల్లింపులు | 11,15,575 | 12,76,338 | 12,74,338 | 14,03,972 |
| 12. మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు | 2,72,656 | 4,27,192 | 3,08,151 | 4,92,702 |
| 13. మూలధన ఖాతా | 10,51,953 | 11,21,090 | 10,95,755 | 12,21,821 |
| 14. రెవెన్యూ లోటు (10-1) | 5,64,296 (1.7%) | 5,23,846 (1.5%) | 5,26,764 (1.5%) | 5,92,344 (1.5%) |
| 15. ప్రభావిత రెవెన్యూ లోటు (14-12) | 2,91,640 (0.9%) | 96,654 (0.3%) | 2,18,613 (0.6%) | 99,642 (0.3%) |
| 16. ద్రవ్య లోటు 9-(1+5+6) | 15,74,431 (4.8%) | 15,68,936 (4.4%) | 15,58,492 (4.4%) | 16,95,768 (4.3%) |
| 17. ప్రాథమిక లోటు (16-11) | 4,58,856 (1.4%) | 2,92,598 (0.8%) | 2,84,154 (0.8%) | 2,91,796 (0.7%) |

2025-26 ఆర్థిక సంవత్సరంలో క్యాపెక్స్ రూ. 11.2 లక్షల కోట్లు ఉంటే 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ. 12.2 లక్షల కోట్లకు పెంచారు. అంటే దాదాపు 9 శాతం ఎక్కువ కేటాయింపులు చేశారు. ఇది ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని చెప్పవచ్చు.

**ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం**

ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని అమలు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. సరళతరం చేసిన ఫారాలు త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. ఇన్కమ్ ట్యాక్స్ స్లాబుల్లో కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు. ఇన్కమ్ ట్యాక్స్ రిటర్న్లు దాఖలు చేసేందుకు గుడువును మరింత పొడిగించారు. ఐటీఆర్ 1, ఐటీఆర్ 2 దాఖలు చేయడానికి జులై 1 వరకు సమయమిచ్చారు. ఇక ఆడిట్ కాని వ్యాపార కేసులు, ట్రస్టుకు ఆగస్ట్ 31 వరకు గుడువు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు.

**కొత్తగా 7 హై స్పీడ్ రైలు కారిడార్లు**

ముంబై-పూణె, పూణె-హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, ఢిల్లీ-వారణాసి, వారణాసి-సిలిగుడి మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రతిపాదించారు.

**రాష్ట్రాలకు రూ.1.4 లక్షల కోట్ల గ్రాంట్స్**

16వ ఆర్థిక సంఘం సిఫార్సులను పూర్తిగా ఆమోదిస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. రాష్ట్రాలకు విడుదల చేసే వాటా 41 శాతంగానే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ రాష్ట్రాలకు మొత్తం రూ. 1.4 లక్షల కోట్లు ఫైనాన్స్ కమిషన్ గ్రాంటుగా ఇవ్వనున్నారు.

**ఇతర ముఖ్యాంశాలు....**

- పెద్ద నగరాలు రూ.1,000 కోట్ల పైగా మున్సిపల్ బాండ్లు జారీ చేసినట్లయితే రూ. 100 కోట్ల ఇన్సెంటివ్ కల్పిస్తారు. చిన్న నగరాలకు అమృత్ స్కీమ్ కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.
- భారతదేశ తదుపరి దశ ఆర్థిక వృద్ధి కోసం బ్యాంకింగ్ సిస్టం అభివృద్ధికి హై లెవల్ కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఫైనాన్షియల్ స్టెబిలిటీ, ఇన్క్లూజన్, కన్జ్యూమర్ ప్రొటెక్షన్ పై దృష్టి పెట్టనున్నారు.
- NRI ఒక కంపెనీలో ఇన్వెస్ట్ చేసే పరిమితిని 5 శాతం నుంచి 10 శాతానికి పెంచారు. మొత్తంగా ఉన్న పరిమితి 10 శాతం నుంచి 24 శాతానికి పెంచారు. దీంతో విదేశీ డబ్బు మరింత ఎక్కువగా దేశంలోకి రానుంది. మార్కెట్ లిక్విడిటీ మెరుగుపడనుంది
- ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ (STT) ను 0.02 శాతం నుంచి 0.05 శాతానికి పెంచారు. ఆప్షన్స్ ప్రీమియం, ఎక్సర్సైజ్ ఆప్షన్స్పై 0.1 శాతం, 0.125 శాతం నుంచి 0.15 శాతానికి పెంచారు.
- కేంద్ర బడ్జెట్లో కంటైనర్ల తయారీ పథకానికి రూ.10,000 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.
- కేంద్ర బడ్జెట్లో క్యాన్సర్ రోగులు ఉపయోగించే 17 ఔషధాలపై పన్ను తగ్గించారు. సెంట్రల్ ఎక్సైజ్ నుంచి బయో గ్యాస్ ద్వారా ఉత్పత్తయ్యే సీఎన్జీకి మినహాయింపు ఇచ్చారు. మైక్రో అవెన్లపై పన్ను తగ్గింపు, పౌర విమానాల విడిభాగాలపై పన్ను తగ్గించారు.
- ఏపీ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే ప్రణాళికలకు అనుగుణంగా బడ్జెట్లో అమరావతి రాజధాని అభివృద్ధి కోసం రూ.1,128.91 కోట్లు కేటాయించారు. ఏపీలో రేర్ ఎర్త్ కారిడార్ ఏర్పాటు, ఏపీ మీదుగా హైస్పీడ్ రైల్ కారిడార్లు, కొబ్బరి రైతుల కోసం పథకం, అరకు వ్యాలీలో మౌంటెన్ ట్రైన్లు వంటివి ప్రకటించారు.
- కేంద్ర బడ్జెట్లో రైల్వేలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ కు రూ.10,134 కోట్లు కేటాయించారు. తెలంగాణకు 5,454 కోట్లు కేటాయించారు.
- హైదరాబాద్-చెన్నై బుల్లెట్ రైలు ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్-చెన్నై మధ్య ప్రయాణ సమయం కేవలం 2 గంటల 55 నిమిషాలకు తగ్గిపోతుంది. ఈ ప్రాజెక్టు తెలంగాణకు, ఏపీలకు అతిపెద్ద ఎకనామిక్ కారిడార్గా ఉపయోగపడుతుంది.

---

- ★ స్వతంత్ర భారత్లో తొలి కేంద్ర బడ్జెట్ను 1947 నవంబరు 26న నాటి ఆర్థిక మంత్రి ఆర్కే షణ్ముఖం శెట్టి ప్రవేశపెట్టారు.
- ★ దేశంలో అత్యధికసార్లు (10) బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్దే. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు.
- ★ బ్రిటిష్ కాలం నుంచి 1999 వరకు ఫిబ్రవరి చివరి పనిదినాన సాయంత్రం 5 గం.లకు బడ్జెట్ను ప్రవేశ పెట్టేవారు. ఆర్థిక శాఖ మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా పాత సాంప్రదయాన్ని మార్చి ఫిబ్రవరి 1ఉదయం 11 గంటలకు ప్రవేశపెట్టడం మొదలుపెట్టారు.
- ★ 2017లో ప్రభుత్వం బడ్జెట్ తేదీని ఫిబ్రవరి నెల చివరి నుంచి ఒకటవ తారీఖుకు మార్చింది. మార్చ్ నెలాఖరు నాటికి పార్లమెంటు ఆమోదం పొందేందుకు వీలుగా ఈ మార్పు చేసింది.
- ★ జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి పదవిలో ఉండి బడ్జెట్ను ప్రవేశపెట్టారు.
- ★ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా రికార్డును నెలకొల్పారు.
- ★ బ్రిటిష్ కాలం నుంచి కేంద్ర బడ్జెట్ కాపీల్ని లెదర్ సూట్కేస్లో తీసుకువచ్చేవారు. 2019లో నిర్మలా సీతారామన్ బాహీ ఖాతాగా పిలిచే ఎరుపు రంగు వస్త్రంలో (క్లాత్ బ్యాగ్) బడ్జెట్ ప్రతులు తీసుకొచ్చారు. దీనిపై జాతీయ చిహ్నం ముద్రించబడి భారతీయ సంస్కృతికి తెరదీశారు.
- ★ కరోనా సమయంలో డిజిటల్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది. కొత్త యాప్ కూడా లాంచ్ చేశారు. దీంట్లోనే బడ్జెట్ గురించి పూర్తిగా తెలుసుకునే వీలుంది.
- ★ అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన వ్యక్తిగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డును సొంతం చేసుకున్నారు. 2020 ఫిబ్రవరి 1న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఏకంగా 2 గంటల 40 నిమిషాల పాటు ఆమె ప్రసంగించారు.
- ★ భారత దేశ చరిత్రలో అతి తక్కువ సమయంలో బడ్జెట్ ప్రసంగాన్ని ముగించిన మంత్రి హీరూభాయ్ పటేల్. 1977లో మధ్యంతర బడ్జెట్ను ప్రవేశపెట్టిన ఆయన తన ప్రసంగాన్ని 800 పదాలతోనే ముగించారు.

సూర్య



# INTERMEDIATE MODEL QUESTION PAPERS ECONOMICS

### JUNIOR INTER MODEL QUESTION PAPER ECONOMICS - I

**Section - A**

Answer any THREE. Each question carries 10 Marks.

3 x10 =30 Marks

1.What is National Income? Explain various components of National Income.

2. Explain the Economics of Large Scale production.

3. What is Perfect market? Explain how price is determined under Perfect Competition.

4. Explain the concept of Effective Demand with the help of the diagram.

5. Explain the "Law of Returns to Scale" with suitable diagram?.

**Section - B**

Answer any EIGHT. Each question carries 5 Marks.

8x5 = 40 Marks

6. What are the functions of Money?

7. Explain the difference between the Economics and Statistics.

8. Explain the Circular flow of income with suitable diagram.

9.. Why does demand curve slope downwards from left to right?

10. Explain the types of Price Elasticity of demand.

11. List out the properties of indifference curve.

12. What are the determinants of supply?

13. Explain the various types of Utility.

14. Explain the relationship between Average cost and Marginal Cost?

15. What is Monopoly? Explain the features Monopoly.

16. Explain the types of Markets.

17. What are the sources of Public Revenue?

**Section - C**

Answer any FIFTEEN. Each question carries 2 Marks.

15x2 = 30 Marks.

18. Transfer Earnings
19. Duopoly
20. Gross Interest
21. Disposable Income
22. Intermediatary Goods
23. Wealth
24. Cardinal Utility
25. Giffen Goods
26. Pie Diagram
27. Define Mode with Example
28. Production function
29. Precapita income
30. Price Discrimination
31. Opportunity Cost
32. Laissez-faire
33. JB Says law of market
34. Liquidity
35. Capital
36. Equilibrium Price
37. Quasi Rent

### SENIOR INTER MODEL QUESTION PAPER ECONOMICS - II

**Section - A**

Answer any THREE. Each question carries 10 Marks. 3 x10 =30 Marks


1. Define Small Scale Industry. Explain the importance of Small Scale industries in Indian Economy. What are the problems faced by Small Scale Industries?

2.What are the Remedial measures in rapid growth of population?

3.Explain the features of Indian Economic System?

4. What are the causes for rapid population growth in India? Mention prevention steps for it.

5. What are the causes for low productivity in agriculture in India? Suggest some measures to improve it.



**Section - B**

Answer any EIGHT. Each question carries 5 Marks. 8x5 = 40 Marks

6. Explain the causes for Unemployment in India.

7. Explain any five causes for inequalities in the distribution of Income and Wealth.

8. Mention the reasons for failure of Cooperative Farming.

9. Explain the Role of NABARD in the field of agriculture and Rural credit.

10. Critically examine the industrial policy resolution - 1991.

11. Explain the aims of 12th Five Year Plan.

12. What is Tertiary Sector? Write about importance of Tertiary Sector in India.

13. Explain the causes of Regional Imbalances in Andhra Pradesh.

14. Explain the Components of Environment.

15. Explain the Welfare Programmes in Andhra Pradesh.

16. What are the indicators of Economic development?

17. Mention the features of W.T.O

**Section - C**

Answer any FIFTEEN. Each question carries 2 Marks. 15x2 = 30 Marks.

18. Planning Commission
19. Fragmentation of land Holdings
20. Range
21. Janani Suraksha Yojana
22. LIC
23. Balanced Reginal Development
24. TRIPS - TRIMS
25. Ecology
26. Soil Erosin
27. NITI Ayog
28. Infrastructural facilities
29. Economic Development
30. Human Capital
31. Urbanization
32. TRIMS
33. Rythu Bazar
34. Agmark
35. Percapita income
36. Industrial Estate
37. Bio Diversity

### Junior Inter Economics Imp Questions

**10 Marks Questions:**

1. Explain the classifications of Markets? (March-2012)

2. What is perfect Market? Explain how Price is determined under Perfect Market?
(March-2011, May.2012, March-2013)

3. What is Monopoly? Explain how price determination under Monopoly.

4. Explain the Keynesion theory of Employment? (March-2013, May-2013, March-2015)

5. Explain law of Diminishing Marginal Utility? (Mar.2011, May-13, March-2015)

6. Explain law of Equi Marginal Utility? (June-2010)

7. Explain various methods of measurement (computation) of National Income? (March-2015)

8. Explain the different forms of Price Elasticity of Demand. (May,2011)

9. Describe the Internal and External Economies?

10. Critically examine the law of variable proportions?(May-2013, March-2015)

11. Explain the law of returns to scale? (March-2012, March-2013)

**5 Marks Questions :**

1. Explain the Robbin's definition of Economics.

2. What is Utility? Explain various types of Utility? (June-2010, May-2012, March-2013)

3. Explain the factors that determine Demand? (March-2010, March.2012, May.2012)

4. What are the factors determining Elasticity of Demand? (March-2011)

5. Describe Income and Cross Elasticity of Demand.

6. What is National Income? Explain various components of National Income? (Jun.2010)

7. Characteristic features of monopolistic competition.

8. Compare Perfect Competition and Monopoly.

9. What are the factors that determine the factor prices.

10. Explain the Ricardian theory of EconomicRent?
March-2012, May2012)

11. Explain the factors determing Real Wages? (Mar.2013, May.13)

12. "Supply creates its own demand". Comment on the statement. (May-2011, March-2015)

13. List out various items of Public Expenditure.

14. Define the causes of Inflation.

15. State any three major functions of Central Bank.

16. Explain the difficulties of Barter System.

17. Explain the functions of Money ? (Mar.-2011, May-2011, Mar.2012, May. 2012, Mar.-13)

18. Explain various kinds of deposits accepted by Commercial Banks? (June-2010)

(tobe continued...)

Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous), Madanapalli



TG intermediate Model Question Papers

# Commerce (First Year)




**Intermediate Commerce First Year Model Paper**

Time: 3 Hours Maximum Marks: 100

PART - A

**SECTION - A** 2 × 10 = 20

I. Answer any TWO of the following questions

1. Define partnership. Explain its merits and demerits.
2. Explain the characteristics of a joint stock company.
3. Explain the differences between preference shares and equity shares.

**SECTION - B** 4 × 5 = 20

II. Answer any FOUR of the following questions

4. Define business. Explain its features.
5. Explain the features of co-operative societies.
6. Explain the types of promoters.
7. What are the problems faced by Indian MSMEs
8. What are the advantages of MNCs
9. What are the benefits of e-business

SECTION - C 5 × 2 = 10

III. Answer any FIVE of the following questions

10. Profession
11. Commerce
12. Minimum Subscription
13. Statutory Corporation
14. FDI
15. Debenture
16. E Banking
17. Service Enterprises

**PART - B (Accounts)**

SECTION - D

IV. Answer the following question 1 × 20 = 20

18. From the following Trial Balance, prepare Sai Traders' Final Accounts for the year ended 31-03-2025.

| Debit Balances | Amount | Credit Balances | Amount |
|---|---|---|---|
| Opening Stock | 5000 | Capital | 22000 |
| Purchases | 4700 | Creditors | 3000 |
| Wages | 800 | Bills Payable | 5400 |
| Carriage | 500 | Discount | 2400 |
| Rent | 1000 | Sales | 9000 |
| Salaries | 1200 | Bank Overdraft | 2000 |
| Discount | 400 | | |
| Advertisement | 800 | | |
| Customs Duty | 600 | | |
| Factory Insurance | 300 | | |
| Machinery | 12000 | | |
| Debtors | 6000 | | |
| Furniture | 9000 | | |
| Speed Post Charges | 700 | | |
| Bad Debts | 800 | | |
| Total | 43800 | Total | 43800 |

Adjustments

1. Value of closing stock: 5400
2. Prepaid wages: 300
3. Outstanding rent: 400
4. Depreciation on machinery and furniture: 10%

**SECTION - E**

V. Answer any ONE of the following questions 1 × 10 = 10

19. Prepare Three Column Cash Book from the following particulars (March 2024).

| | | |
|---|---|---|
| 1. | Cash in hand | 10000 |
| | Cash at bank | 15000 |
| 3. | Cash sales | 900 |
| 4. | Issued cheque to Sai | 1800 |
| | Discount allowed | 200 |
| 6. | Received cash from Uma | 1850 |
| | Discount allowed | 150 |
| 8. | Cash withdrawn from bank for office use | 600 |
| 9. | Salaries paid by cheque | 400 |
| 10. | Cash purchases | 600 |
| 11. | Cash deposited into bank | 1000 |

20. Prepare a Bank Reconciliation Statement of M/s Madhavi Traders and find the balance as per Pass Book as on 31- 12 -2013.

(1) Cash book balance on 31 12 2013 -Rs.50000

(2) Cheques amounting to Rs. 25,000 issued on 25 12 2013 were presented on 05 01 2014 -?25000

(3) A cheque for ?20,000 deposited on 21 12 2013 was dishonoured on 08 01 2014 -?20000

(4) Interest on investment ?1,500 collected and credited by bank but not entered in cash book -?1500

(5) Bank charges debited in pass book only -?120

**SECTION - F**

VI. Answer any TWO of the following questions 2x5=10

